# అవ్వ - పిల్లి

ఇదిగో ఇంకో పద్య రూపంలో ఉన్న కథ..ఈ పాత జ్ఞాపకాలు అన్నీ నెమ్మదిగా గుర్తుకు తెచ్చుకుని రాస్తున్నాను. ఎక్కడన్నా తప్పులు కనపడితే సరిదిద్దమని విన్నపము.

రొట్టె దెచ్చి ఇంటిలోను
        బెట్టి అవ్వ నీళ్ళకేగె
తిరిగివచ్చి చూడ, రొట్టె
        దినుచు నుండె నొక్క ఎలుక.
పళ్ళు గొరుకు కొనుచు నొక్క
        పిల్లి దెచ్చి ఇంటబెట్టి
గొల్లపేటలోను పాలు
        గొనుటకొరకు బోయెనవ్వ.
తిరిగి వచ్చి చూడ, పిల్లి
        తినుచునుండె నెలుకనపుడు.
చూచి, సంతసించి, పాలు
        దాచి, అవ్వ తలుపు వేసి,
పంచదార కొరకు బోయె
        త్వరితముగ దుకాణమునకు.
అచ్చటనుండి తిరిగివచ్చి
        అవ్వ తలుపు తీసి చూడ,
పాడు పిల్లి రొట్టె మ్రింగి
        పాలు కూడ త్రాగివేసె.

Keywords: Avva - Eluka - Pilli - Rotte katha , Pillala Kathalu

www.maganti.org    Vamsi M Maganti    contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com

PDF created with pdfFactory trial version www.pdffactory.com